17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 13 ఫిబ్రవరి 2024
పేజీలు : 10

## బుల్కాపూర్ నాలా బఫేర్ జోన్‌లో నలభై మూడు అంతస్తుల నిర్మాణాలు



- నాలలో భారీ పరికరాలు పెట్టి పనులు...
- చోద్యం చూస్తున్న నీటిపారుదల అధికారులు..

2లో

మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12):

# విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించాలి

- కొత్తగడిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలంటూ ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): పచ్చకామెర్లతో అస్వస్థకు గురైన విద్యార్థినీలకు మెరుగైన వైద్యం అందించి త్వరితగతిన కోలుకునేందుకు సత్వర సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. సోమవారం కొత్తగడి లోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పచ్చకామెర్ల మూలంగా అస్వస్థకు గురైన విద్యార్థినీల ఆరోగ్య పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిల్లో మనో , ధైర్యాన్ని కలిపిస్తూ, ఆహారంలో మార్పులు చేస్తూ శక్తివంతమైన ఆహారాన్ని, పండ్లు అందిస్తూ, విద్యా ర్థినీలకు సరైన సంరక్షణలో వైద్య సేవలు అం దించాలని అధికారులకు సూచించారు. మిగతా 3లో

# పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అంతరించి పోతున్న చేతి వృత్తుల వారికీ చేయుత
- అర్హులకు బ్యాంకర్లు విద్యా రుణాలు అధికంగా ఇవ్వాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,12):

జిల్లాలోని ప్రజలు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు.జిల్లాలోని మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... 18 రకాల చేతి వృత్తుల వారికీ పిఎం విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడం వలన అంతరించి పోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. మిగతా 3లో

# సర్వేయర్ల కొరతతో... సామాన్యులు సతమతం



- ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం దొరకని భూ సమస్యలెన్నో
- ఒక్కో సర్వేయర్‌కు రెండు మండలాలు కేటాయింపు
- ఏ మండలంలో పూర్తిస్థాయి పనిచేసే అవకాశం లేక ఇబ్బందులు
- కార్యాలయాలకు అర్జీదారులు, దాటవేత ధోరణిలో సర్వేయర్లు
- ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలంటున్న రైతులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : రంగారెడ్డి జిల్లా అంటేనే విలువైన భూములకు నిలయం. ఇక్కడ ప్రతి గజం భూమి వేలాది రూపాయలు ధర పలుకుతుండగా... కొన్ని మండలాల్లో అది లక్షల్లోకి కూడా చేరింది. అయితే వంద గజాల ప్లాట్ మొదలు, గుంటలు, ఎకరాలుగా చిన్న చిన్న కమతాలుగా కొనుగోలు చేస్తున్న సామాన్యులు వాటిని రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో సరిచూసుకోవాలంటే... సర్వేయర్‌ను ఆశ్రయించాల్సిందే. ఇలాంటి సమయంలో సరైన కొలతకోసం దరఖాస్తు చేసుకుంది మొదలు కార్యాలయాల చుట్టూ... చెప్పులరిగేలా తిరగడం తప్పనిసరి అవుతోంది. ఇక రైతుల మాట వేరేగా చెప్పనక్కర్లేదు. భూమిని ఎంతో సెంటిమెంట్‌గా భావించే రైతుల మధ్య గట్ల పంచాయతీ తీర్చాల్సిన సర్వేయర్లు అనుకున్న స్థాయిలో లేకోవడంతో జిల్లాలో ప్రతినిధ్యం ఏదో ఒక చోట ఏదో ఒకరకమైన పంచాయతీ పోలీస్ స్టేషన్లకు చేరడం పరిపాటే... సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేసినా సర్వేయర్లు అందుబాటులో లేక ఎక్కడి సమస్యలు అక్కడ ఉండడంతో పాటు దాయాదుల మధ్య విబేధాలు తీవ్రమవుతున్నాయి. మిగతా 2లో

# సర్వేయర్ల కొరతతో... సామాన్యులు సతమతం

***మొదటిపేజీ తరువాయి...***

రంగారెడ్డి జిల్లాల్లో 14 మందే

రంగారెడ్డి జిల్లాలో మొత్తం 27 మండలాలు ఉండగా... మండలానికి ఒక సర్వేయర్ ఉండాల్సిన క్రమంలో కేవలం 14 మంది సర్వేయర్లతో కాలం నెట్టుకొస్తుంది ఆ విభాగం. దీంతో రైతులు, వ్యాపారులు, సామాన్యులు సర్వే కోసం దరఖాస్తు చేసుకోవడం, మండల సర్వేయర్ అందుబాటులో లేకపోవడంతో ఏడీపైనా భారం పడుతుంది. మండల్లోనే కాకుండా ఆర్డీవో స్థాయిలో, జిల్లా స్థాయిలోని అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) ఆఫ్ సులోనూ సిబ్బందిలేక ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఎవ్వరైనా ఏడీ సర్వేకోసం దరఖాస్తు చేసుకుంటే... పూర్తిగా మండల సర్వేయర్లపైనే ఆధారపడాల్సి వస్తోంది.

పెండింగ్‌ల్లో వేల దరఖాస్తులు

ఓవైపు ధరణీ తెచ్చిన తంటాలతో ఇప్పటికే అనేక భూ సమస్యలకు సంబంధించిన పరిష్కారం కోసం దరఖాస్తులు పట్టుకొని కలెక్టరే ట్ చుట్టూ జనాలు తిరుగుతుండడంతో పాటు మండలంలో సర్వేయర్ అందుబాటులో ఉండడం లేదని ఏడీ కార్యాలయానికి సైతం రైతులు చెక్కర్లు కొడుతున్నారు. నగరానికి దూరంగా విసిరేసినట్లు ఉన్న కలెక్టరేట్‌కు మారుమూల ప్రాంతాల నుంచి వస్తున్న రైతులు ప్రభుత్వం, అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

అసలు సమస్య సర్వేయర్లు లేకపోవడమే

నిత్యం వందలాది మంది రైతులు, వ్యాపారులు భూ సర్వే కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. సర్వేయర్ల కొరత ఉండడంతో వీరంతా నెలల తరబడి ఎదురుచూసే పరిస్థితి దాపురించింది. మండలంలో సర్వేయర్లు అందుబాటులో లేని కారణంగా జిల్లా కేంద్రాల్లోని రెవెన్యూ శాఖలకు రైతులు, బాదితులు క్యూ కడు తున్నారు. దీంతో జిల్లాలో భూ కొలతల కోసం ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో అర్థమవుతుంది.

పంచనామా కోసమూ పరేషానే

ఇప్పటివరకు అధికారిక లెక్కల ప్రకారం రంగారెడ్డి జిల్లాలో వేలల్లో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఈ దరఖాస్తులను పరిశీలించకపోవడానికి ప్రధాన కారణం సర్వేయర్ల కొరతనే అని అధికారులు వాపోతున్నారు. రంగారెడ్డి జిల్లాలో 601 రెవెన్యూ గ్రామాలుండగా, 575 గ్రామాలకే విలేజ్ మ్యాప్ ఉంది. జిల్లాలో 1,67,550 సర్వే నంబర్లు ఉంటే 1,12,858 సర్వే నం బర్లకు మాత్రమే టీఫాన్ ప్రకారం రికార్డు ఉంది. మిగిలిన 54,692 సర్వే నంబర్లకు రికార్డు లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు. మొయినాబాద్ మండలం ముర్తుజాగూడ, బొమరాస్‌పేట మండలం ఏర్పుమల్ల, కొడంగల్ మండలంలోని అంగడి రాయచూర్ గ్రామాల్లో దశాబ్దాల క్రితం రీ సర్వే చేసినా... సర్వేయర్ల కొరత కారణంగా సర్వే పూర్తి కావడం లేదనేది అధికారుల అభిప్రాయం. ఇలాంటి గ్రామాల్లో సర్వేకోసం దరఖాస్తు చేసుకున్న రైతులు సమస్య సకాలంలో పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయి. ప్రైవేటు వ్యక్తుల భూములే కాకుండా... సరిహద్దులను నిర్ణయించడంలో జాప్యం జరుగుతుండడంతో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.

# బుల్కాపూర్ నాలా బఫేర్ జోన్‌లో నలబై మూడు అంతస్తుల నిర్మాణాలు...





మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః మణికొండ మున్సిపల్ పరిధిలో 194 ఆ/ 3 సర్వే నెంబర్‌లో కాతా నెంబర్ 60010 ఆ నలుగురు నిర్మాణ సంస్థ కొనుగోలు చేసి ప్రక్కనే ఉన్న బుర్కాపూర్ నాలా పోతుండడంతో సదరు భూమి యాజమాని అయిన ఆ నలుగుగు ఇరిగేషన్ అధికారులతో ఒప్పందం చేసుకొని నాళా బఫర్ జోన్‌లో నిర్మాణం చేస్తున్నా నీటి పారుదల శాఖ చూసి చూడనట్టు వ్యవహరిస్తూ వారికి సహకరిస్తున్నారు. అమాయక ప్రజల సొంతింటి కలలు కంటూ తహ తహతహలాడుతూ అందినకాడికి డబ్బులు పోగేసి లోన్‌లు తీసుకొని సొంతింటి కల నేరవేర్చుకుంటున్నారు. అలాంటి వారిని టార్గెట్ చేసుకొని నిర్మాణాలు చేస్తున్న బిల్డర్స్ ఎక్కడ పడితే అక్కడ నిర్మాణాలు చేస్తూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారు. బఫర్ జోన్‌కి దూరంగా నిర్మాణాలు చేయవలసిందిపోయి ఏకంగా నాలలో భారి మిషన్ ట్యాంకులు పెట్టి నిర్మాణాలు చేస్తున్నారంటే వారికి ఏ విధంగా అధికారులు లొంగిపోయారో అర్థం చేసుకొవచ్చు. డబ్బుల కోసం ఎంతకైనా తెగిస్తారని ఈ సంఘటనలు చూస్తే అర్థం అవుతుంది. ఉన్నాతాధికారులు వీటిపైన చర్యలు తీసుకొవాలని పలువురు స్థానికులు కొరుతున్నారు.

# సంత్ సేవాలాల్ 285వ జయంతిని విజయవంతం చేయాలి

## సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12):సంత్ సేవాలాల్ 285 వ జయంతిని విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రఘురాం రాథోడ్ పిలుపునిచ్చారు. సోమవారం కందుకూరు మండలం కేంద్రంలో గిరిజన తండాల ముఖ్య నాయకులు సేవాలాల్ జయంతి సందర్భంగా ఆర్డీవో సూరజ్ కుమార్, సిఐ మక్బుల్ జానీతో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 15వ తారీకున సేవాలాల్ మహారాజ్ జయంతిని కందుకూరు మండలంలో ఉన్న తండా ప్రజలు అందరూ ఏకమై సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఘనంగా జరుపుకోవాలని కోరారు. శోభాయాత్ర ర్యాలితో పాటు, కందుకూరు మండల కేంద్రంలో జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయగలరని కందుకూరు మండలం స్టీరింగ్ కమిటీ సభ్యులు కోరారు.కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీంలాల్ పవార్, సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కొర్ర రాజు నాయక్,స్టీరింగ్ కమిటీ కన్వీనర్ బాణావత్ బాలు నాయక్, మెగావత్ మాణిక్యం నాయక్, విస్లావత్ శ్రీను నాయక్, స్టీరింగ్ కమిటీ సభ్యులు సభవాట్ క్రిష్ణా నాయక్, మోహన్ నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, బన్సీలాల్ నాయక్, హరిలాల్ నాయక్, శంకర్ నాయక్, జైపాల్ నాయక్, శ్రీను నాయక్,రమేష్ నాయక్, భీమా నాయక్,గోవర్ధన్ నాయక్,కిరణ్ నాయక్ ,రాజేష్ నాయక్,వంశీ నాయక్,శ్రీకాంత్ నాయక్,మునిస్వర్ నాయక్,శ్రీను నాయక్ గార్లు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి

## ఛైర్మన్ మధుమోహన్

★ మున్సిపాలిటీ ప్రత్యేక బడ్జెట్ 25.16 కోట్లుకు అమోదం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12): తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రత్యేక నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో 2024-25 సంవత్సర ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఛైర్మన్ మధుమోహన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ... తుక్కుగూడ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు అందరి సహకారంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక బడ్జెట్ 25. 16 కోట్ల బడ్జెట్‌ను కౌన్సిల్ అమోదించారు.సీసీ రోడ్డు ,భూగర్భ డ్రైనేజీ అభివృద్ది పనులకు 4. 94 కోట్లు ,సిబ్బంది జీత బత్యములు 3.70 కోట్లు , గ్రీన్ బడ్జెట్ 1.79 కోట్లు, 1/3 బాలన్స్ బడ్జెట్ 2.54 కోట్లు, పారిశుద్ధ్య నిర్యాహణకు కొరకు 1.48 కోట్లు , అడ్మినిష్టషన్ నిర్వాహణకు 0.82 కోట్లు గా అమోదించారు.ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, తూర్పు అనిత జయరాజ్, ఎరుకల శివకుమార్ గౌడ్, కొప్పుల పద్మాశివయ్యగౌడ్, బూడిద తేజశ్వీణిశ్రీకాంత్ గౌడ్, బాకీ విలాస్, రెడ్డి గళ్ల సుమన్, జపాల భవాన సుధాకర్, రాజమోని రాజు , మున్సిపల్ కమీషనర్ బి వెంకట్ రాం, ఎఈ భార్గవ్ రెడ్డి, వెంకటేష్, ఎస్ జంగయ్య, టిపిఎస్ వెంకట రఘునాథ్, సుమతి, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవులున్న లేకున్న గ్రామప్రజలకు అండగా ఉంటా

-ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేనిది -గ్రామస్థుల సహకారంతో గ్రామంలో అభివృద్ధి - తాజా మాజీ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డి






చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12) ః పదవులు ఉన్న లేకున్న మల్లారెడ్డిగూడ ప్రజలకు అండగా ఉంటానని తాజా మాజీ సర్పంచ్ మల్గారి మోహన్‌రెడ్డి అన్నారు. ఐదేళ్ల పాటు మల్లారెడ్డిగూడ గ్రామ ప్రజలకు సర్పంచ్‌గా సేవలందించడంతో గ్రామస్థులు మోహన్‌రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాకు రాజకీయ జీవితం ఇచ్చి గత ఐదేళ్ల క్రితం మల్లారెడ్డిగూడ సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటామని, ఏమిచ్చిన మీ రుణం తీర్చుకోలేనిదన్నారు. గ్రామ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటానని తెలిపారు. ఐదేళ్ల సర్పంచ్ పదవీకాలంలో గ్రామస్థుల సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పదవులు ఉన్న లేకున్న ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని అన్నారు. ఐదేళ్లలో మల్లారెడ్డిగూడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, గ్రామంలో ఏ సమస్య ఉన్న వార్డు సభ్యుల సహకారాలతో పరిష్కరించమన్నారు. ఐదేళ్ల పాటు గ్రామ ప్రజలు తమకు ఎంతో సహకరించారన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీవో విఠలేశ్వర్‌జీ, మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి, నాయకులు కోటాల శంకరయ్య,గ్రామస్థులు మాధవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీను, మహిళలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థినిలకు మెరుగైన వైద్యం అందించాలి



**మొదటిపేజీ తరువాయి...** విద్యార్థినిల ఆరోగ్య మెరుగుకు ఎంత ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వైద్య అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశ్రమ పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుధ్యని పాటించాలని కలెక్టర్ సూచించారు. వంట గదిలో పనిచేసే సిబ్బంది కూడా పరిశుభ్రంగా వుంటూ వంటకాలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. త్రాగునీటికి సంబంధించి అదేవిధంగా పాఠశాల మరమ్మతులు, లీకేజీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌కు సూచించారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో భాగంగా నీటి సంపును, భోజనశాల, వంట గది, స్టోర్‌ను పరిశీలించి ఆహారపు పదార్థాల నిలువల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్‌తో పాటు డీఎస్సీడబ్ల్యూ మల్లేశం, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో జీవరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వంట గదిని పరిశీలిస్తున్న కలెక్టర్, పాఠశాల ప్రిన్సిపల్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

## పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పిఎం విశ్వకర్మ పథకం ద్వారా మొదటి విడతగా 50 వేలు అందజేస్తారు. తదుపరి అవసరమైన మేరకు లక్ష నుండి రెండు లక్షల వరకు ఋణం ఇవ్వడం జరుగుతుందన్నారు. 2023 -24 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక లక్ష్యం 18,370 కోట్లు కాగా, 44,287 కోట్లు మంజూరు చేసి 241 శాతంతో లక్ష్యాన్ని అధిగమించారన్నారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. పట్టాన ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యా కై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తుకు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సి,ఎస్టీ,బిసి, మైనారిటీ, పరిశ్రమలు, డిఆర్ డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్ధిదారులకు మంజూరు చేయాలనీ కోరారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని కోరారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి నెలకొకసారి లేనిచో



రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా కోరినారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వ యం చేసుకోవాలని సూచించారు. వన్ టైం సెట్టిల్మెంట్‌పై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు.

ఈ సమావేశంలో కెనరా బ్యాంకు డిజిఎం సంజయ్ కుమార్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్బిఐ ఎల్‌డిఓ గోమతి, నాబార్డ్ అధికారి రమేష్, జిఎండిఐసి రవీందర్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, ఆయా బ్యాంకుల మేనేజర్లు, డీఆర్డీవో పద్మజ రాణి, మెప్మా, ఎస్సీ కార్పొరేషన్, డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర దేవాలయంలో చొరబడిన దొంగలు

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో గల వీరభద్ర దేవాలయంలో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి గుడిలో ఉన్న పలు సామాగ్రిని దొంగలించారని పూజారీ మల్లేశం తెలిపారు. అట్టి గుడిలో ఉన్న హుండీలో గల దాదాపు 70 వేలు దొంగలించబడ్డాయని తెలిపారు. ఈ విషయం పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.



# ప్రారంభమైన పెళ్లి భాజలు

- వివాహ మహొత్సవాలకు శుభముహూర్తాలు
- మూడు నెలలు 30 శుభ ఘడియలు
- ఏప్రిల్ దాటితే ఆగస్టు వరకు ఆగాల్సిందే
- ఫంక్షన్ హాల్, క్యాటరింగ్కు ఎనలేని డిమాండ్
- ఇంటింటా సందడే సందడి

**మాఘమాసం రానే వచ్చింది. వస్తూ వస్తూ మంచి ముహూర్తాలను కూడా తీసుకువచ్చింది. కొన్ని రోజుల విరామం తర్వాత శుభకార్యాలు చేసుకునేందుకు మాఘమాసం నుంచి శ్రీక్రోధి నామ సంవత్సర చైత్రమాసం వరకు మూడు నెలలపాటు మంచి ముహూర్తాలున్నాయి. నేటి నుంచి ప్రారంభమవుతున్న శుభ ఘడియల్లో మ్రోగనున్న భాజా భజంత్రీల మధ్య వేల సంఖ్యలో జంటలు ఒకటయ్యేందుకు పల్లెలు, పట్టణాలు సిద్ధమయ్యాయి. పెళ్లిళ్లతో పాటు గృహప్రవేశాలు, భూమి పూజలు, ఉపనయనాలు, బారసాలలు, విగ్రహ ప్రతిష్టలు ఇలా అన్ని శుభకార్యాలకు అనువుగా 30కి పైగా శుభ ఘడియలన్నాయి. చైత్రమాసం దాటిన తర్వాత ఆగస్టు వరకు మంచి ముహూర్తాలు లేని నేపథ్యంలో అన్ని శుభకార్యాలను నిర్వహించేందుకు అందరూ సిద్ధమయ్యారు. శుభగడియలు ఆరంభమవుతున్న సందర్భంలో ఎటు చూసినా సందడి వాతావరణం, హడావిడి కనిపిస్తోంది. దీంతో మునుపెన్నడూ లేని విధంగా ఫంక్షన్ హాళ్లు, కేటరింగ్ తోపాటు అనుబంధ వ్యాపారాలకు ఎనలేని డిమాండ్ నెలకొంది. వీటితో పాటు వస్త్ర వాణిజ్య, బంగారు దుకాణాలు సైతం కొనుగోలుదారులతో కళకళలాడుతున్నాయి.**



కోనాయిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి శేఖర్ దంపతులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : ఆదివారం నుంచి ప్రారంభమైన మాఘమాసంలో పెళ్లిళ్లు వచ్చే మూడు నెలల పాటు మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఈ నెల 11వ తేదీ ఆదివారం నుండి మాఘమాసం ప్రారంభం అవడంతో 13వ తేదీ నుండి శ్రీ క్రోధినామ సంవత్సర చైత్రమాసం ఏప్రిల్ 28 తేది వరకు శుభకార్యాలకు అనువైన శుభ ఘడియలు పెద్ద ఎత్తున ఉన్నాయి. మాఘమాసం, ఫాల్గుణ మాసం, చైత్రమాసంలో సుమారు 30 వరకు విశిష్టమైన ముహూర్తాలు ఉన్నట్లు వేద పండితులు చెబుతున్నారు. గడిచిన కొన్ని రోజుల నుండి మంచి ముహూర్తాలు లేకపోవడం ఏప్రిల్ దాటిన తర్వాత ఆగస్టు వరకు శుభ ఘడియలు లేని సందర్భంలో అన్ని శుభకార్యాలను ఈ మధ్యకాలంలో పూర్తి చేసేందుకు అందరు సిద్ధమవుతున్నారు. ఫిబ్రవరి నెలలో 7, మార్చి నెలలో 11, ఏప్రిల్ నెలలో 10 రోజులపాటు మంచి ముహూర్తాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఫిబ్రవరి నెల మాఘ మాసానికి సంబంధించి ఈ నెల 11,12, 13, 14, 15, 18, 24, 28, 29 తేదీల్లో ముహూర్తాలు ఉన్నట్లు పండితులు చెబుతున్నారు. వచ్చే నెల మార్చి 2,3 తేదీల్లో సైతం వివాహాలు జరిపించేందుకు అనువైన గడియలు ఉన్నాయని పండితులు పేర్కొన్నారు. ఫాల్గుణమాసం మార్చి 15,17, 20, 22, 24, 25 తేదీల్లో ఏప్రిల్ 3,4 తేదీల్లో వివాహ ముహూర్తాలు బలంగా ఉన్నాయని అంటున్నారు. దీంతో పాటు చైత్రమాసమైన ఏప్రిల్ 9వ తేదీ 18, 19, 20, 21, 22, 24, 26 తేదీలలో వివాహాలు జరిగేందుకు శుభ ఘడియలుగా పురోహితులు చెబుతున్నారు. ఏప్రిల్ 28వ తేదీ నుండి మూడం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో శ్రావణమాసం వరకు అంటే ఆగస్టు వరకు వివాహ ముహూర్తాలు లేవని చెబుతున్నారు. వైశాఖ, జేష్ఠ మాసాల్లో వివాహ ముహూర్తాలకు లేవని పంచాంగ కర్తలు వ్యవహరిస్తున్నారు. మళ్ళీ శ్రావణమాసం అంటే ఆగస్టు నుండి తిరిగి వివాహాలు జరిపించుకోవచ్చని పురోహితులు చెబుతున్నారు. ఆగస్టు 4 వరకు ఎటువంటి శుభముహూర్తాలు లేవని చెబుతున్న వాళ్ళు అనంతరం శ్రావణమాసంలోనే సెప్టెంబర్ 3 వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయంటున్నారు. అనంతరం సెప్టెంబరు 4 నుండి భద్రపదంలోని అక్టోబర్ 2 వరకు కూడా ముహూర్తాలు లేవని చెబుతున్నారు. తర్వాత ఆశ్వీజయం



నుండి అంటే అక్టోబర్ మూడు నుండి కార్తీక మార్గశిరం మాసాలలో డిసెంబర్ 30 వరకు మళ్లీ ముహూర్తాలు ఉన్నట్లు చెబుతున్నారు. తర్వాత జనవరిలో ఎటువంటి ముహూర్తాలు లేవంటున్న వాళ్లు మళ్లీ 2025లో రాబోయే మాఘమాసంలో అంటే ఫిబ్రవరి 27 వరకు ముహూర్తాలు ఉన్నాయి గాని ఫాల్గుణ మాసంలో మాత్రమే మార్చి 18 వరకు ఎలాంటి ముహూర్తాలు లేవని కూడా పురోహితులు చెబుతున్నారు.

**ప్రారంభమైన పెళ్లిళ్ల సందడి :**

శుభకార్యాలకు అనువైన శుభ ఘడియలు ప్రారంభమైన నేపథ్యంలో మండల వ్యాప్తంగా శుభకార్యాలు నిర్వహించేందుకు అందరూ సిద్ధమయ్యారు. ముఖ్యంగా పెళ్లిళ్లు, గృహప్రవేశాలు శంకుస్థాపనలు వంటి శుభకార్యాలతో పాటు విగ్రహ ప్రతిష్టలు ఆలయ ప్రారంభోత్సవాలకు అనువైన ముహూర్తాలు వచ్చిన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. ఈ మూడు నెలల పాటు ఉన్న మంచి ముహూర్తాలలో వేల జంటలు ఒక్కటి కానున్న నేపథ్యంలో పెళ్లి శుభకార్యానికి అవసరమైన ఫంక్షన్ హాల్లో క్యాటరింగ్ బ్యాండ్ మేళాలు, వీడియో గ్రాఫర్లకు మంచి డిమాండ్ నెలకొంది. అలాగే పెళ్లి పత్రికలు, నూతన పట్టు చీరలు, పరిణయ పట్టు చీరలు, ఫోటో వీడియో గ్రాఫ్లు, ట్రావెల్ ఏజెంట్లు, పెళ్లి మండపాలు, పూల షాపులు, కిరాణా, కూరగాయల సప్లయర్స్, వంట మనుషులు, కార్మికులు, పురోహితులు, టైలర్స్, సాంస్కృతిక కళాకారులు, విద్యుత్ దీపాలంకరణ చేసేందుకు ఎలక్ట్రిషన్స్, మంగళ వాయిద్యాలు, డ్రమ్స్, డిజేలు, ఆర్కెస్ట్రా తదితర వాటికి ఈ మూడు నెలలు డిమాండ్ నెలకొని ఉంది.

సూర్య
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

## ఇర్విన్ జి.పిలో సిసిరోడ్ల నిర్మాణానికి రూ.35లక్షల మంజూరు హర్షణీయం

**గ్రామస్థుల ఇబ్బందులపై స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలకు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు : యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు దళపతిగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): ఇర్విన్ గ్రామంతో పాటు గ్రామపంచాయతిలోని దిల్‌వార్‌ఖాన్‌పల్లి, రెడ్డిపురం, గాంగ్యనగర్‌తాండలలో ప్రజా ఇబ్బందులను గుర్తించి 7 సిసి రోడ్ల మంజూరుకు కృషిచేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలకు ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ చెప్పారు. ఎమ్‌ఎన్‌ఆర్‌ఈజిఎస్ ద్వారా ఇర్విన్ గ్రామంలో వివిధ కాలనీలలో ఒక్కో సిసి రోడ్డుకు 5లక్షల రూపాయల నిధుల చొప్పున 4సిసి రోడ్లు, అదే విధంగా దిల్‌వార్‌ఖాన్‌పల్లిలో 5లక్షలతో, రెడ్డిపురంలో 5లక్షల రూపాయలతో పాటు గాంగ్యనగర్‌తాండలో 5లక్షల రూపాయల నిధులతో నూతనంగా సిసి రోడ్లు నిర్మించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 35లక్షల రూపాయల నిధులు మంజూరుచేయడం పట్ల గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇర్విన్ గారమపంచాయతిలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం నిధులతో 7 సిసి రోడ్ల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం దళపతిగౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా తాము గత 15రోజుల కిందట ఇర్విన్ గ్రామపంచాయతిలోని కాలనీలు, శివారు గ్రామాలు, తాండాలో నెలకొన్న ఇబ్బందులను గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన సిసి రోడ్ల నిర్మాణ ఆవశ్యకతను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి వివరించి సిసిరోడ్ల మంజూరులో కీలకభూమిక పోశించినట్లు తెలిపారు. రాబోవు 5యేండ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఇర్విన్ గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేయడం జరుగుతుందని దళపతిగౌడ్ వివరించారు.

## రాబోయే నీటి ఎద్దడిని సమర్థంగా ఎదుర్కోవాలి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : రాబోయే నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని జలమండలి రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పలు కాలనీలలో మిషన్ భగీరథ పైపులు వేసి వదిలేశారు. వారికి బిల్లులు కూడా ప్రతి నెల వస్తున్నాయి. మిషన్ భగీరథ ట్యాంకులు ఇంకా ఉపయోగంలోకి రాకపోవడంతో రాబోయే ఎండాకాలంను దృష్టిలో ఉంచుకొని పనులు త్వరితగతిన పూర్తి చేసి, నీళ్లు అందించాలని ప్రజలకు అవగాహన ప్రోగ్రాములు ఏర్పాటు చేయాలని, అదే విధంగా ప్రభుత్వ ట్యాంకర్లను సిద్ధం చేసి ఉంచాలని, మంచినీరు సరైన సమయానికి ప్రజలకు అందించాలని, నీరు అందని కాలనీలకు మంచినీరు అందించాలని పేర్కొనడం జరిగింది. నీటిసమస్య పరిష్కారానికి చేయాల్సిన చర్యలను మెమోరండంలో సూచనలుగా పొందుపరచడం జరిగింది. బండ్లగూడ పరిధిలో కొత్త కనెక్షన్లు 5 వేల నుంచి 10 వేల వరకు పెరగడం చేత ఇప్పటికే అందిస్తున్న రెండు మిలియన్ గ్యాలన్ల వాటర్ అనేది సరిపోవడం లేదని జీఎం చెప్పారు. సన్‌సిటీ పద్మశ్రీ హిల్స్‌లో స్థలం లేని కారణంగా కొత్త రిజర్వాయర్ నిర్మాణానికి ఆలస్యం అవుతుందని జీఎం వివరించారు. స్థానిక నాయకులు కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్‌గౌడ్, రాంప్రసాద్, రాజశేఖర్, మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

### కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్ న్యూస్(ఫిబ్రవరి 12)దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతుల ప్రధానిగా చరిత్ర పుటలకెక్కనున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనలో అమలు చేసిన రైతు సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో రైతులను కలిసి వివరించేందుకు చేపట్టిన గ్రామ పరిక్రమ యాత్ర ఉత్తర ప్రదేశ్ లోని ముజఫర్ నగర్ నుండి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చేతుల మీదుగా కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్ కుమార్ చాహర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వివిధ జిల్లాలలో రైతులతో బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కలిసి వీక్షించే కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నాగారం గ్రామంలోని ఒక వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యక్ష ప్రసార వీక్షణ కార్యక్రమంలో రైతులు బిజెపి నాయకులతో కలిసి పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ యూపీఏ 1'యూపీఏ 2 హయాంలో కుదేలైన వ్యవసాయ రంగాన్ని నరేంద్ర మోడీ పట్టాలెక్కించారని అందులో భాగంగా వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను గణనీయంగా పెంచారని కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో చిన్న సన్న కారు రైతులకు ఏటా ఆరువేల రూపాయల పెట్టుబడి కార్యక్రమాన్ని అమలు చేశారని అంతర్జాతీయ మార్కెట్లో రసాయన ఎరువుల ధరలు విపరీతంగా పెరిగినప్పటికీ వ్యవసాయ రంగానికి మద్దతుగా నిలవాలని పాతదరలకే డిఎపి యూరియాను అందుబాటులో రైతులకు ఉంచిన ఘనత నరేంద్రమోడీదని శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు దేశవ్యాప్తంగా సేంద్రియ వ్యవసాయాన్ని ప్రాకృతిక వ్యవసాయాన్ని



ప్రోత్సహిస్తూ మన వ్యవసాయ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో గిరాకీ పెరిగేలా నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించడంతోపాటు వ్యవసాయంలో నూతన సాంకేతిక ఆవిష్కరణలను కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం వేగంగా ముందుకు తీసుకు వెళుతున్నదని శ్రీధర్ రెడ్డి గుర్తు చేశారు ఈ నేపథ్యంలోనే కిసాన్ మోర్చా జాతీయ అధ్యక్షుడు రాజ్ కుమార్ చాహర్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి రచ్చబండ వద్ద నరేంద్ర మోడీ గ రైతు సంక్షేమ పథకాలను వివరించనున్నమని చెప్పారు. ఈ క్రమంలో ఆయా గ్రామాల్లో ఉత్తమ రైతులను మిలటరీ రిటైర్డ్ జవాన్లను సన్మానించబోతున్నామని శ్రీధర్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించడంతోపాటు సహచర బిజెపి నాయకులతో కలిసి గోపూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహ్మారెడ్డి ,కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు మోర నర్సింహ్మారెడ్డి, పోతర్ల సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ రెడ్డి ,ఎంపీటీసీ కుండె వెంకటేష్ జైపాల్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి, అశోక్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మూర్తిజగుడాలో పంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం

**- గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నప్పుడే ప్రజాప్రతినిధులకు గుర్తింపు - మండల వ్యవసాయ అధికారి మూర్తిజగుడా ప్రత్యేక అధికారి రాగమ్మ**



మొయినాబాద్ మేజర్ న్యూస్:గ్రామాభివృద్ధి లక్ష్యంగా అభివృఎద్ధి చేసుకుంటే గ్రామాల్లో సర్పంచులకు ఎంపిటిసి లకు ప్రజా ప్రతినిధులకు గుర్తింపు వస్తుందని మండల వ్యవసాయ అధికారి ప్రత్యేక అధికారి రాగమ్మ అన్నారు సోమవారం మండల పరిధిలోని ముర్సుగూడ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయితీ ద్వారా మాజీ సర్పంచ్ చప్పిడి మానెమ్మ చేతుల మీదుగా పంచాయతీ పాలకవర్గానికి ఈ నాయకులకు ఘన సన్మానం జరిపించారు ఈ సందర్భంగా వార్డు సభ్యులతో పాటు పంచాయతీ కోఆప్షన్ సభ్యులు పూలమాలలతో శాలువాలతో మాజీ సర్పంచ్ మనం ఘనంగా సన్మానించారు గ్రామంలో ముందుగా సర్పంచ్ మానెమ్మను ప్రత్యేక అధికారి రాగమ్మ కార్యదర్శి లావణ్యలు సన్మానించారు పంచాయతీ పాలకవర్గమైన ఉపసర్పంచ్ వసంత వార్డు సభ్యులు అనురాధ మహేశ్వరి సరళ ఔరంగా కృాఎష్ణారెడ్డి గోపాల్ మోసిన్ గణేష్లతోపాటు పంచాయతీ కోఆప్షన్ సభ్యులైన సామ రామచంద్రరెడ్డి ఆలమాకుల కృాఎష్ణ యాదవ్ మమతలను ఆమె సన్మానించారు గ్రామ ప్రజా ప్రతినిధులు సామ పెంటారెడ్డి సామా మోహన్ రెడ్డి లను సర్పంచ్ చేతుల మీదుగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మనమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఐదు సంవత్సరాలు ల పాటు పంచాయతీ పాలకవర్గంతో పాటు కో ఆప్షన్ సభ్యులు యువకులు ప్రజలు గ్రామ అభివృాఎద్ధికి సహకరించారని గ్రామ ప్రజలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలో మురుగు కాలువలు లేకుండా చేశామని హరితహారం తో పాటు పరిసర హాల్లో పరిశుభ్రత కు సహకరించిన అందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గుంతల దర్శన్ రెడ్డి వెంకటేష్ వడ్డే రమేష్ పెంటారెడ్డి మోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## మంచాల ఎంపీడీవో బదిలీ - ఎంపీడీవో శ్రీనివాస్‌కు ఘన సన్మానం

మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 12) : మంచాల ఎంపీడీవో శ్రీనివాస్ యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సెర్ప్ ఉద్యోగులు ఘనంగా ఎంపీడీవోను ఘనంగా శాలువతో సన్మానించారు. మండలంలో ఐదు ఏండ్లు పని చేసిన ఎంపీడీవో శ్రీనివాస్ సేవలను కొనియాడారు. ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, మంచాలలో పనిచేసినందుకు సంతోషంగా ఉందని, మంచాల మండల ప్రజల సహాయ సహకారాలు మరువలేనివని ఎంపీడీవో శ్రీనివాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శోభ, ఓపీలు అనిత, స్వాతి, మండల సమాఖ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.



# మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం అందించాలి

## సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య



మిషన్ భగీరథ ఏఈ యాదయ్యకు సమ్మె నోటీసు అందిస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రామక్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణ శివారులోని మిషన్ భగీరథ ప్లాంట్ దగ్గర కార్మికులతో కలిసి ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసును ఏఈ యాదయ్యకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకనుగుణంగా వేతనాలు అందించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా..కేంద్ర ప్రభుత్వం పెడ చెవిన పెడుతుందని ఆరోపించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు స్వామినాథన్ కమిషన్‌ను ఇంప్లిమెంట్ చేయాలని ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు రాజు, మోహన్, సాయిలు, గోపాల్, కిషన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలి

## ★ కమిషనర్‌ను కోరిన కాంగ్రెస్ కార్పోరేటర్లు



కమీషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్పోరేషన్ లో కుంటుపడిన అభివృద్ధి పనులపై వెంటనే అత్యవసర సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ కార్పోరేటర్లు కమిషనర్ ను కలిసి కోరారు. సోమవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్ వేణుగోపాల్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ... కార్పోరేషన్ లో రహదారులు పాడైయి సంవత్సరాలు గడిచినా అధికారులు, మేయర్ పట్టించుకోకపోవడంతో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. దీనిపై పలుమార్లు పిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి నివారణకు జలమండలి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్ లో మిగిలిన పనులకు తీర్మానాలు చేసి పాత పనులను పునరుద్ధరించి,కొత్త పనులను ప్రారంభించి నిరంతర ప్రక్రియ గా అభివృద్ధి పనులు కొనసాగించాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పోగుల నర్సింహ్మారెడ్డి,రాసాల వెంకటేష్ యాదవ్, తోటకూర అజయ్ యాదవ్, బింగి జంగయ్య యాదవ్,బొమ్మక్ కళ్యాణ్ కుమార్, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు దానగళ్ల యాదగిరి,గుర్రాల వెంకటెష్ యాదవ్, పులకండ్ల జంగారెడ్డి,పొద్దటూరి వెంకటేష్ గుప్తా తదితరులు పాల్గోన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ కృషి

## : పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్



భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, తదితరులు

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 12): మున్సిపాలిటీలో మౌలిక సదు పా యాల కల్పనకు కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి మొదటి వార్డు ఇస్మాయిల్ ఖాన్ గూడ, 3వ వార్డు పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహ్మా స్వామి కాలనీలో 10లక్షలు, 4వ వార్డు పరిధిలో 20లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులకు సోమవారం కమిషనర్ వేమన్ రెడ్డితో కలసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా మున్సిపాలిటీని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించామని, ప్రజల అవసరతలకు అనుగుణంగా ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని గుర్తు చేశారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, చింతల రాజశేఖర్, మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ బాలేష్, ఆయా కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం..



విజయ్ చక్రవర్తి.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): కూరగాయల దుకాణం నుండి బయటకు వెల్లిన ఓ వ్యక్తి అదృష్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగిచెర్ల శ్రీ లక్ష్మినర్సిహ హిల్స్ లో నివాసముంటున్న ముద్దుల విజయ్ చక్రవర్తి (39) బొల్లిగూడెం లో కూరగాయల దుకాణం నడిపేవాడు. గతసంవత్సరం డిసెంబర్ 27వ తేదీన మధ్నాహ్నాం షాపు నుండి బయటకు వెల్లి ఇప్పటికి తిరిగిరాక పోగా అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుందిని దీంతో కుటుంభ సభ్యులు ఆచూకి కోసం తెలిసిన వారివద్ద అడిగినా ఫలితం లేకపోవడంతో భార్య ముద్దుల ప్రశాంతి సోమవారం మేడిపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి తెలిపారు.

# గుండెపోటుతో గాదం రాములు యాదవ్ మృతి



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు గాదం రాములు యాదవ్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. కాగా రాములు యాదవ్ మృతితో పూడూరు గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి బీఆర్ఎస్ పార్టీకి విశేషంగా సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. అదేవిధంగా పూడూరు చుట్టుపక్కల గ్రామాలలో గల దేవాలయాల్లోని అమ్మవార్లకు పంచ లోహాలతో ఆభరణాలు తయారు చేయిస్తూ తన దైవభక్తిని చాటుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మాజీ సీఎం కేసీఆర్ తనకు ఆదర్శ నాయకుడని ఎల్లప్పుడూ చెబుతూ ఉండేవారని గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపేవారు. మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీకి గాదం రాములు యాదవ్ మృతి తీరని లోటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నూతన గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులు



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): తాండూరు పట్టణంలో జుంటుపల్లి శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు బెన్నూర్ వరదరాజ్ జోషి నూతన గృహప్రవేశంలో యాలాల మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి, యాలాల పిఎసిఎస్ వైస్ చైర్మన్ వడ్డే రాములు జుంటుపల్లి దేవాలయం మాజీ చేర్మెన్ జె రాఘవేందర్రావు, మాజీ ఎంపిటిసి శరణుభూపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సోదరుడు తిరుపతి రెడ్డిని మర్యాదపూర్వంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు కోరని అమృతప్ప



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొడంగల్ కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి ఎనుముల తిరుపతి రెడ్డి నివాసంలో మండల కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ అధ్యక్షులు కోరని అమృతప్ప మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు.

# వికారాబాద్ నూతన సీఐ నాగరాజుకి సన్మానం



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): వికారాబాద్ నూతన సీఐగా నాగరాజు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో సోమవారం తెలంగాణ సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొనింటి సురేశ్, జిల్లా నాయకులు మల్లేశం, మాణిక్ నాయక్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మోమిన్ పేట, వికారాబాద్ పోలిస్ స్టేషన్ లలో ఎస్ఐ గా విధులు నిర్వహించిన మచ్చలేని పోలీసు అధికారి నాగరాజు, వికారాబాద్ సీఐగా రావడం పట్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఐ పార్టీ బలోపేతానికే సభ్యత్వం నమోదు

## సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): సిపిఐ పార్టీ బలోపేతానికే సభ్యత్వం నమోదు కార్యక్రమం జరుగుతుందని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024, సంవత్సరానికి గాను సభత్వ నమోదు జరుగుతుందని తెలిపారు. కార్మికులు, కర్షకులు,వివిధ రంగాలలో ప్రవేట్ సెక్టార్ లో పనిచేస్తున్న ఉద్యోగులు సిపిఐ పార్టీ పట్ల ఆకర్షితులై పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందని తెలిపారు. సిపిఐ పార్టీ పేదల పక్షాన నిలబడి, పేదల కోసం పనిచేయడమే కాకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై నిలదీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండలం ఏఐటీయూసీ కార్యదర్శి దండు రమేష్, ఇంద్రానగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, సిపిఐ పార్టీ సభ్యులు వెంకటమ్మ, లక్ష్మీ, మణెమ్మ, సుజాత, రమేష్, ఎన్.ఆంజనేయులు, ఎన్. రజిత, యాకూబ్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం - కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, వృత్తిధర్మాన్ని అంకితభావం, చిత్తశుద్ధితో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. కడ్తాల్ మండల ఎంపిడిఓగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న రామకృష్ణనాయక్‌కు సోమవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి హాజరై బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా కడ్తాల్ ఎంపీడీఓగా రామకృష్ణ నాయక్ మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కల పెంపకం,ఇంకుడు గుంతల నిర్మాణం, ఫార్మ్ పాండ్,ఆవుల షెడ్ల నిర్మాణాలు, పల్లె ప్రగతి కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా నిలిచారని తెలిపారు. 75 సంవత్సరాల వజ్రోత్సవాల వేడుకలు,తెలంగాణ దశాబ్ది ఉత్సవాలతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక నేతల, అధికారుల సమన్వయంతో ఆయన విజయవంతంగా నిర్వహించి జిల్లాలోనే కడ్తాల్ మండలాన్ని ఆదర్శంగా నిలిపారని గుర్తుచేశారు. తెలంగాణకు హరితహారం కార్యక్రమంతో మండలంలోని సర్పంచుల, ఇతర ప్రజాప్రతినిధులు,అధికారులు, కార్యదర్శుల సహకారంతో లక్షల సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం చేపట్టి విజయవంతం చేశారని ఎల్.ఎన్.రెడ్డి కొనియాడారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి భాను నాయక్,వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు, మండల పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

★కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షులు బుక్క పాండురంగారెడ్డి




కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ బూత్ అధ్యక్షుడు బుక్క పాండురంగారెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలపై అవగాహన ప్రజలకు కల్పించారు. గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు విద్యుత్తు సర్వీస్ నెంబర్, ప్రజా పాలన దరఖాస్తు జిరాక్స్ పత్రాలు విద్యుత్ సిబ్బంది ఇంటింటికి తిరిగి సేకరించారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అదేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

### –సుమారు రూ.3లక్షల ఆస్తి నష్టం

### –బాధిత కుటుంబాలకు సహకారం అందించిన దాతలు







చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12) ః చేవెళ్ల పంచాయతీ పరిధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం కావడంతో ఇంటిలోని వస్తువులన్ని కాలి బూడిదయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.... చేవెళ్లలోని భగత్‌సింగ్ కాలనీలో సన్నాయి శ్రీనివాస్, రాధిక నివాసం ఉంటున్నారు. సోమవారం ఉదయం ఫ్రిజ్ దగ్గర షార్ట్ సర్క్యూట్ ఏర్పడిందని, ఇంట్లోని వస్తువులు, 200కిలోల బియ్యం, తులం బంగారం, రూ.20వేలు బూడిదపాలు అయ్యాయని బాధితులు ఆవేధన వ్యక్తం చేశారు. షార్ట్ సర్క్యూట్ ఏర్పడినప్పుడు ఇంట్లో ఎవరు లేకపోవడంతో మంటలు తీవ్రంగా వ్యాపించడంతో చుట్టుపక్కల వారు గమనించి ఇంట్లో ఉన్న వస్తువులను బయటకు తీశారు. కొద్దిగా ఆలస్యమైతే సిలిండర్ పేలే పరిస్థితి ఉండేదని వాపోయారు. షార్ట్‌సర్క్యూట్ ఏర్పడిన విషయాన్ని స్థానికులు ట్రాన్స్‌కో ఏఈ, రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ ఏఈ జానీ మొయినోద్దిన్, ఆర్ఐ రాజేష్ సంఘటన స్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. సుమారు రూ.3లక్షల వరకు ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ కారణంగా రోడ్డుపడ్డా కుటుంబాన్ని ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి రూ.20వేలు, చేవెళ్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం పూజారులు శ్రీకాంత్,శ్రీపాద్ రూ.10వేలు, నాయకులు బ్యాగరి శ్రీనివాస్ రూ.5వేలు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ నిత్యావసర సరుకులు అందజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కొత్తబ్రాహ్మణపల్లికి మహర్ధశ

– మాడ్గుల మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం , కల్వకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ప్రత్యేక చొరవతో మాడ్గుల మండలంలోని కొత్త బ్రాహ్మణపల్లికి మహర్ధశ చేకూరనున్నట్లు మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఇటీవలే తమ గ్రామపంచాయతి నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డికి స్థానికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు వివరించడంతో వెంటనే స్పందించిన ఆయన కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎమ్ఎన్ఆర్ ఈజిఎస్ నిధుల నుండి 10లక్షల రూపాయల నిధులతో రెండు సిసిరోడ్లు మంజూరుచేసినట్లు జోజిరెడ్డి వివరించారు. ఈ మేరకు సోమవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కొత్త బ్రాహ్మణపల్లి గ్రామస్థుల ప్రధాన సమస్యలను విన్నపించిన వెంటనే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాబోవు 5యేండ్ల కాలంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి సమస్యలు లేని గ్రామంగా కొత్త బ్రాహ్మణపల్లిని తీర్చిదిద్దేలా స్థానికులతో కలిసి కృషిచేస్తామని ఈ సందర్భంగా జోజిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## మూడు నెలల జీతాలు ఇవ్వండి సారూ....!!

★ వైద్య ఆరోగ్య శాఖలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వానికి వినతి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 12): వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు గత 3 నెలలుగా వేతనాలు రావడం లేదని, కుటుంబ పోషణ, పిల్లల స్కూల్ ఫీజులు, ఆర్థిక భారం పెరిగి జీవనం భారంగా మారిందని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ముందు తెలంగాణ మెడికల్ – హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఓట. రఫియొద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక మహేశ్వరం సామజిక ఆరోగ్య కేంద్రంలోని ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు ఆసుపత్రి ముందు తమ నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం జీతాలు విడుదల చేసేవరకు రోజు ఉదయం అరగంట ఆసుపత్రి ముందు నిరసన తెలుపుతామని వైద్యాధికారి డా. గాయత్రి దేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేసి మమ్ములను ఆదుకోవాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జైనుల్, శంకర్ రాజు, సాయి, రమేష్, పద్మ, నరేందర్, కొమురమ్మ, యాదమ్మ మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## నల్గొండ పోరు గర్జనను విజయవంతం చేయాలి

### జడ్పీటిసి బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) నేడు మధ్యాహ్నం 3 గంటలకు నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని జడ్పీటిసి బొక్క జంగారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైతుల ప్రయోజనాలను గండి కొట్టే విధంగా కృష్ణానది మీద ఉన్న నీటి ప్రాజెక్టులను నిర్వహణ బాధ్యతను కేంద్రానికి దారాదత్తం చేస్తూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న గర్జనకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డికి సన్మానం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాసులు కలిశారు. అనంతరం సీఐకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తలారి ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు యెట్టయ్య ముదిరాజ్, భోగాల శ్రీనివాస్, లక్ష్మణ్, నర్సింగ్‌రావు, సంతోష్ ముదిరాజ్, లక్ష్మణ్, రవికాంత్‌రెడ్డి, కుమార్, సత్తయ్య, మేడ సుధాకర్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో సత్తాచాటిన మైలవరకు భవానీ



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన మైలవరపు భవాని జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని సత్తాచాటారు. పది వేల మీటర్ల పరుగులో కాంస్య పతకం, 400 మీటర్ల పరుగు రిలే లో కాంస్య పతకంలను సాధించారు. మైలవరపు భవాని ప్రస్తుతం సీబీఐటీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన భవానీకి పతకాలను సాధించడంతో సంతోషం వ్యక్తం చేశారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ 18 వ వార్డు కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ వార్డులో వివిధ కాలనీలలో జలమండలి డిపార్టుమెంట్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ వాటర్ మ్యాన్లతో కలిసి ప్రతి ఇంటికి తిరిగి పరిశీలించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని గోకరి సురేష్‌గౌడ్ వెల్లడించారు.

# రేపు పుల్వామా ఉగ్రదాడి అటాక్ బ్లాక్ డే

యం.గురునాథ్ రెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): రేపు పుల్వామా ఉగ్ర దాడి అటాక్ బ్లాక్ డే సందర్భంగా దోమ మండలంలో పుల్వామా అటాక్ శ్రద్ధాంజలి అర్పించడానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని సీఆర్ పిఎఫ్ ఎక్స్ సర్వీస్ మెన్ యం.గుర్నాథ్ రెడ్డి కోరారు. వికారాబాద్ అసోసియేషన్ ప్యారా మిలటరీ సభ్యులు, త్రిదల బలగాల సభ్యులు, ఆన్ డ్యూటీలో సెలవు వచ్చినమిత్రుడు ఆకుతోట వెంకటయ్య ముదిరాజ్ ఆర్మీ ఈ ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. ఇందులో ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి వారి జన్మదిన వేడుకలు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): శ్రీశ్రీశ్రీ మార్కండేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం మేడిపల్లి ఉప్పల్ బస్ డిపో ఎదురుగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నేతలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం అందరికీ స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఆరాధ్య దైవంగా శ్రీ శ్రీశ్రీ మార్కండేయ స్వామిని కొలుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల గణేష్ నేత, సెక్రటరీ గోపు సుభాష్ నేత, కోశాధికారి ఏ ఆర్ ఎన్ తదితరులు పాల్గోన్నారు.

# బీజెపీ జిల్లా ఉపాధ్యక్షునిగా కె.వివేకానందరెడ్డి నియమాకం



బీజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి12):భారతీయ జనత పార్టీ (బీజెపీ) జిల్లా ఉపాధ్యక్షునిగా కె.వివేకానందరెడ్డిని నియమిస్తూ బీజెపి జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా తనను నియమించినందు కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన రాష్ట్ర నాయకులు శివరాజ్,కేపీ రాజులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కోన్నారు.

# జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర బదిలీ

● కొత్త డిపిఈఓగా కె.విజయ భాస్కర్ నియమాకం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి12): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు భారీగా బదిలీ అయ్యారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.నవీన్ చంద్ర బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మేడ్చల్ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారిగా పనిచేస్తున్న కె.విజయ భాస్కర్‌ను వికారాబాద్ జిల్లా డిపిఈఓగా నియమించారు.

★ ఎక్సైజ్ సీఐల బదిలీలు....

పరిగి,తాండూరు ఎక్సైజ్ సీఐలు జి.చంద్రశేఖర్,బి.అనంతయ్య,వికారాబాద్ డిటిఎఫ్ సీఐ దన్వంత్‌రెడ్డిలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.వారి స్థానాల్లో పరిగి ఎక్సైజ్ సీఐగా పి.నీరజదేవి, తాండూరు ఎక్సైజ్ సీఐగా ఎల్.బాలగంగాధర్‌లను నియమించారు. అదే విధంగా డిస్టిక్ టాస్క్‌ఫోర్స్ టీం సీఐగా కె.శ్రీనివాస్‌లను నియమించారు.

# మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ టీంకు కిట్లు పంపిణీ

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక



శామీర్‌పేట,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : తెలంగాణ క్రీడా పాఠశాలలో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా టీంకు కిట్ల పంపిణి చేశారు. సోమవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు స్టాన్లీజోన్స్ జాతీయ స్థాయిలో జరిగే అథ్లెటిక్స్ టోర్నమెంటులో పాల్గొనే క్రీడాకారులకు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహ్మదాబాద్లో జరిగే 19వ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులు రాష్ట్రానికి, జిల్లాకు పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ క్రీడాకారులుగా ఎదగటానికి ఇటువంటి గ్రామీణ స్థాయి క్రీడలు ఎంత గానో దోహదపడుతాయని తెలిపారు. క్రీడాకారులు తమ తమ కోచ్ల ఆధ్వర్యంయలో ఉత్తమ శిక్షణలో ఎదిగి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాన్ని ఏర్పాటు చేసుకుకోవాలని చె ప్పారు. అనంతరం అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా నుంచి ఎంపికైన 13 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల ను ంచి ఉత్తమ ప్రతిభ కనపర్చి ఎంపిక అయ్యారన్నారు. ఈ నెల 16 నుంచి 18 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో జరిగే మెగా ఈవెంట్స్లో మన మేడ్చల్ విద్యార్థులు పాల్గొంటారన్నారు. మున్ముందు క్రీడాకారులు సత్ప్రవర్తనతో తల్లిదండ్రులకు, పాఠశాలకు, ప్రాంతానికి, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకరావాలని సూచించారు. ఎంపిక అయిన టీంకు కోచ్ శ్వేత, మేనేజర్ అశోక్ కుమార్ లు వెల్లనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ ఆసోసియేషన్ సభ్యులు అశోక్ కుమార్, దయాల్, శేఖర్, వరలక్ష్మి, సురేందర్, గోపాల్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 12 లక్షలతో అభివృద్ధి పనులు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం.

కీసర,మేజర్ న్యూస్: దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 12లక్షలతో అభివృద్ధి పనులకు చైర్మన్ వసుపతి ప్రణీత, స్థానిక కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్ లు శంకుస్థాపన చేశారు. 5వ వార్డులో పోచమ్మ కాలనీలో మున్సిపల్ నిధులు 7 లక్షలతో భూగర్భ మురికి కాలువ పనులు మరియు శ్యామ్ సింగ్ కాలనీలో 5 లక్షలతో సి సి రోడ్డు పనులను ప్రారంభించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పోచమ్మ గుడి అవరణలో దాత వెంకటేష్ కట్టించిన మిని వాటర్ ట్యాంకును సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, డి.ఇ చిరంజీవి, మద్ది పాండు గౌడ్, రాజు ముదిరాజ్, బాల్ రెడ్డి, నరేష్ గౌడ్, నవీన్, పృధ్వీ, లక్ష్మీనారాయణ, నాగేందర్, సాయి లత, జే అర్ గణేష్, వంశీ కృష్ణ, నర్సింగ్, వెంకటేష్, కమలేశ్ కాలని వాసులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి వారి జన్మదిన వేడుకలు



శామీర్పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) : పద్మశాలిలు శ్రీశ్రీశ్రీ శివభక్త మార్కండేయ స్వామి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. శామీర్పేట్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామి ఆలయంలో ఉదయం 8:30 గంటల నుంచి అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రారంభించారు. శివభక్త మార్కండేయ స్వామికి అర్చన, మహా మంగళహారతి నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు, షామీర్పేట్ ఎంపీపీ ఎల్లిబాయి దంపతులు, జడ్పిటిసి అనిత లాలయ్య దంపతులు, మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ ట్రాన్సఫార్మర్ ప్రారంభం



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): పీర్జాదిగూడ నగర పాలక సంస్థ మూధవ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ పురం కాలనీ లో సోమవారం నాడు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి,ఏ డి ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ సత్యనారాయణ, కాలనీ వాసులతో కలిసి కొబ్బరికాయకాయ కొట్టి ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ అంతరాయం ఉండరాదనే ఉద్దేశ్యంతోనే నూతనంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యుత్ సరఫరాను అందిచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మనోహర్ రెడ్డి,కృష్ణా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# చెల్లెల్ని ప్రేమిస్తున్న యువడుడి కిడ్నాప్, దాడి

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12) :
సొంత చెల్లెల్ని ఓ పరాయి యువకుడు ప్రేమించటాన్ని జీర్ణించుకోలేని అన్న అతన్ని కిడ్నాప్ చేసి దాడులకు దిగిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరధి సంస్కృతి టౌన్ షిప్‌లో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్ స్పెక్టర్ బి రాజువర్మ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ పట్టణం సూర్యనగర్ కాలనీకి చెందిన సురిమల్ల ఉదయ రాజు(23) అదే ప్రాంతంలోని ఓ యువతి ప్రేమించు కుంటున్నారు.

ప్రేమ వ్యవహారం యువతి అన్న తనుష్ కు ఇటీవల తెలియటంతో తీవ్ర స్థాయిలో మందలించి చంపుతానని బెదిరించాడు. భయాందోళనలకు గురైన ఉదయరాజు ఈ నెల 8న పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్ లో నివాసం ఉంటు బిటెక్ చదువుతున్న మిత్రులు పృద్వీ, చైతన్యల వద్దకు వచ్చి ఉంటున్నాడు. చెల్లెల్ని ప్రేమించటాన్ని తట్టుకోలేని తనుష్ ఎలాగైనా అంతం చేయాలనే కక్షతో ఈ నెల 10న రాత్రి 8 గంటల సమయంలో మరో ముగ్గరు మిత్రులతో కలిసి 2 బైక్ లపై సంస్కృతి టౌన్ షిప్ కు చేరుకున్నారు. ఇద్దరు మిత్రులతో కలిసి టౌన్ షిప్ నుండి బయటకు వెళ్లుతున్న ఉదయరాజును గమనించి పట్టుకున్న తనుష్ బృందం సభ్యులు బలవంతంగా బైక్‌పై కూర్చోబెట్టుకుని కిడ్నాప్‌కు పాల్పడ్డారు. అక్కడి నుండి మల్కాజిగిరిలోని ఓ ఇంటికి తీసుకువెళ్లి దాడి జరిపి గాయపరిచారు. అనంతరం బొల్లారం నుండి శామీర్ పేట్ వైపు వెళ్లారు. కిడ్నాపు పాల్పడిన వెంటనే స్పందించిన ఉదయరాజు మిత్రులు పోచారం పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఇన్ స్పెక్టర్ రాజువర్మ అప్రమత్తమై 3 పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. తనుష్ ఫోన్ నెంబర్ ఆధారంగా వారు తిరిగిన లోకేషను గుర్తించి అక్కడికి పోలీసులను పంపించి అప్రమత్తం చేయటంతో విషయం తెలుసుకున్న కిడ్నాప్ సభ్యులు బాధితున్ని తార్నాక వద్ద వదలిపెట్టి పరారు అయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు నిజామాబాద్, మల్కాజిగిరి డివిజన్ తో పాటు స్థానికంగా వెతికేందుకు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి గాలింపుకు చేపట్టారు. నిందితులను త్వరలో అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామన్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 149 ఆర్జీలు

- ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లాలా ఆఫీసర్ చంద్రావతి



ప్రజా వాణిలో ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరిస్తున్న అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,12):ప్రజల నుంచి స్వీకరించిన ఆర్జీలను సంబందిత అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయము లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 149 ఆర్జీలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజా రాణితో కలిసి స్వీకరించడం జరిగిందని లా ఆఫీసర్ చంద్రావతి తెలిపారు. స్వీకరించిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా.. ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని లా ఆఫీసర్ చంద్రావతి అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి12):జల్ పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రహించి కాంగ్రెస్ పార్టీలో చేరారు జల్ పల్లి బిజెపి నాయకులు. జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ షేక్ జహంగీర్ అధ్వర్యంలో సోమవారం జల్‌పల్లి బిజెపి మహిళ నాయకురాలు శాంతమ్మ, స్వామి,షేర్ సింగ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించా రు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేయాలని, కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో సముచిత న్యాయం జరుగుతుందని అలాగే పార్టీ వారికి అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆదిల్లా మహేష్,చింతకింది నవీన్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయలపాలైన వ్యక్తి

తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12)ః

లారీ బైకు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన సోమవారం తాండూరు కరణ్ కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం చించొల్లి తాలూకా చౌడాపూర్ గ్రామానికి చెందిన బస్వరాజ్ కలశెట్టి అనే వ్యక్తి తన బైకు (కేఏ 32 ఈడబ్ల్యూ 1288) తాండూరుకు వస్తున్నాడు. మార్గ మధ్యలోని కోటబాస్పల్లి కేరళ మాడల్ హైస్కూల్ దగ్గరు రాగానే అదే మార్గంలో ముందు వెళుతున్న లారీ (కేఏ 39 ఏ 1877) డ్రైవర్ నిర్లక్ష్యంగా సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక ఉన్న బస్వరాజ్ లారీని బైకుతో పాటు ఢీకొట్టాడు. ఈ క్రమంలో బస్వరాజ్ కు రక్తగాయాలు అయ్యాయి. జరిగిన సంఘటనపై బాధితుడు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# ప్రజావాణికి 127 ఫిర్యాదులు

- వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
- కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12)ః ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 127 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్‌లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఇట్టి దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచరాదని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్ల పనులను వెంటనే గ్రౌండ్ చేయాలన్నారు. నిధులు వృధా కాకుండా అవసరమైన మెటీరియల్ తెప్పించుకొని పనులను ప్రారంభించాలని సూచించారు. ఎక్కువ మంది ఉపాధి హామీ కూలీలను వినియోగించుకుని పనులు వేగవంతంగా చేపట్టాలన్నారు. వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా నిర్వహించాలని అన్నారు. సరఫరాలో ఏమైనా సమస్యలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకొ ని నిరాటకంగా నీటి సరఫరాను చేయాలన్నారు. ఆదివారం వికారాబాద్ లో నిర్వహించిన ఓపెన్ కరాటే, కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీలలో కుల్కచర్ల మండ లంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినిలు పోటీలలో పాల్గొని విజయం సాధించిన వారికి జిల్లా కలెక్టర్ సోమవారం వారికి ప్రశంసిస్తూ మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 5గురు జిల్లా అధికారుల బదిలీ

- జడ్పీ సీఈఓ,డిప్యూటి సీఈఓ,డిపిఓ,డీఆర్‌డిఓ,అడిషనల్ డీఆర్‌డిఓలు బదిలీ
- జిల్లాకు కొత్త జడ్పీ సీఈఓ,డిప్యూటి సీఈఓ,డిపిఓ,డీఆర్‌డిఓల నియమాకం




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి12)ఃపార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ శాఖలో సోమవారం భారీగా జిల్లా స్థాయి అధికారులను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.బదిలీల్లో భాగంగా వికారాబాద్ జిల్లాలో సైతం 5గురు జిల్లా అధికారులు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు.వికారాబాద్ జడ్పీ సీఈఓగా పనిచేస్తున్న కె.జనకిరెడ్డిని సంగారెడ్డి జడ్పీ సీఈఓగా బదిలీ చేయగా ఆయన స్థానంలో నిర్మల్ జడ్పీ సీఈఓగా పనిచేస్తున్న ముప్పిరి సుధీర్‌ను వికారాబాద్ జడ్పీ సీఈఓగా నియమించారు.అదే విధంగా వికారాబాద్ డీఆర్‌డిఓగా పనిచేస్తున్న ఎం.ఎ.క్రిష్ణణ్‌ను యదాద్రి భువనగిరి డీఆర్‌డిఓగా బదిలీ చేశారు.ఆయన స్థానంలో మెదక్ డిఆర్‌డిఓగా పనిచేస్తున్న ఎ.శ్రీనివాస్‌ను వికారాబాద్ డీఆర్ డిఓగా నియమించారు. అదే విధంగా వికారాబాద్ జడ్పీ డిప్యూటి సీఈఓగా పనిచే స్తున్న ఎన్.సుభాషిణిని రంగారెడ్డి అడి షనల్ డిఆర్‌డిఓగా బదిలీ చేశారు.ఆమె స్థానంలో జనగామ జడ్పీ డిప్యూటి సీఈఓగా పనిచేస్తున్న ఎన్.వసంతను వికారాబాద్ జడ్పీ డిప్యూటీ సీఈఓగా నియమించారు. అదే విధంగా వికా రాబాద్ జిల్లా పం చాయతీ అధికారి (డిపిఓ)గా పనిచే స్తున్న సిహెచ్. తరుణ్ కుమార్‌ను నిజామాబాద్ డిపిఓగా బదిలీ చేయగా ఆయన స్థానంలో నిజామాబాద్ డిపిఓగా పనిచేస్తున్న పెర్క జయసుదను వికారాబాద్ డిపిఓగా నియమించారు.అదే విధంగా వికారాబాద్ జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓగా పనిచేస్తున్న ఆర్.స్టీవెన్‌నిల్‌ను ములుగు అడిషనల్ డిఆర్‌డిఓ బదిలీ చేశారు.ఆయన స్థానంలో జిల్లాకు ఇంకా ఎవరిని నియమించలేదు.

# ముగిసిన గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర

- ఆనందోత్సవాలతో అమ్మవారి కళ్యాణం
- పటాలు వేసి,అగ్నిగుండాలు తొక్కిన శివసత్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి12):గరిగుట్ట పెద్దమ్మ తల్లి జాతర నేటితో ముగిసింది. జాతరకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకోని మొక్కలు తెచ్చుకున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రాంతం మాదన్న గూడలో దట్టమైన అడవి ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో గరిగుట్టపై వెలసిన పెద్దమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతర కరణ్ కోట్ విఠల్ బాబా ఆధ్వర్యం లో 10వ తారీకు మొదలైన జాతర 12 తారీకు సోమవారం నాడు అమ్మవారి పటాలు వే సి, శివ సత్తులు అగ్నిగుండాలు తొక్కి అమ్మవారి జాతర ముగింపు జరిపారు. జాతర ముగింపు సందర్భంగా అమ్మవారి ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు జల్‌పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడమల యాదగిరి. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి ఆదేశానుసారం ఎస్సై భాస్కర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర శివారు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి జాతర వీక్షించి, పెద్దమ్మ తల్లినీ దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.



# పట్టుబడ్డ పేకాటారాయుళ్లు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12)ః మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో పేకాటా ఆడుతున్న వ్యక్తులు పట్టుబడ్డట్లు కరణ్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు. మొత్తం 6 మంది పేకాటా ఆడుతుండగా పట్టుబడడం జరిగిందని అందులో ఇద్దరు దొరకుకగా 4గురు వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. అందులో వెంకటప్ప, అంజిలప్ప, నర్సిములు, ఆశప్ప, నల్లోల్ల అంజిలప్ప, కుర్వ మల్లప్ప ఉన్నట్లు తెలిపారు.వారి వద్ద నుండి పేకాట ముక్కలు, రూ. 3,175లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.

**సూర్య దినపత్రిక పాఠకులకు గమనిక!**

మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట కార్పొరేషన్ల సూర్య దినపత్రిక పాఠకులకు గమనిక!

ఈ ప్రాంతంలో మా పత్రికలో గతంలో పనిచేసిన విలేకరిని తొలగించడం జరిగింది. కావున అతనితో మా సంస్థకు ఏలాంటి సంబంధం లేదని తాజాగా పీర్జాదిగూడ, బోడుప్పల్ జంట కార్పొరేషన్లకు సంబంధించి **డి. నర్సయ్యని** మా పత్రిక ప్రతినిధిగా నియమించడం జరిగిందని తెలిజేస్తున్నాము.

ఇట్లు

...............

**సూర్య దిన పత్రిక, యాజమాన్యం**

# పైరవీలతో వస్తున్నారు కోట్లు కొల్లగొడుతున్నారు

**-మొయినాబాద్ మండల్ లో పోస్టింగ్ అంటేనే రెవెన్యూ పోలీస్ మండల అభివృఎద్ధి అధికారులకు పండగ -అక్రమ వెంచర్లకు నిర్మాణాలకు అడ్డాగా మారిన మొయినాబాద్ మండల్ -111 జీవోకు నిబంధనలకు తూట్లు పొడుస్తున్న సంబంధిత అధికారులు**

**- పైరవీలతో వస్తున్నారు కోట్లు కొల్లగొడుతున్నారు -ఇది అధికారుల తీరు -ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలే**



మొయినాబాద్ మేజర్ న్యూస్ మొయినాబాద్ మండల్ రెవెన్యూ పరిధిలో జంట జలాశయాలు హిమాయత్ సాగర్ గండిపేట్ ఉండడంతో అప్పటి టిడిపి ప్రభుత్వం జంట జలాశయాలు కలుషితం కాకుండా111 జీవోను ప్రవేశపెట్టింది ఆ 111 మండల ప్రజల పాలిట శాపం అయితే ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగాలు చేసే అధికారులకు మాత్రం పండగల మారింది వారికి కాసుల వర్షం కురిపిస్తుంది మొయినాబాద్ మండల్ హైదరాబాద్ ఐటీ హబ్కు కు కూతబెట్టి దూరంలో ఉండడంతో ఇక్కడ రియల్ వ్యాపారులకు ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగం చేసే అధికారులకు ఈ 111 జీవో వరం లా మారింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండతో స్థానిక బిఆర్ఎస్ నాయకులు అక్రమ వెంచర్లకు శ్రీకారం చుట్టారు మండలంలోని అజీజ్ నగర్ హిమాయత్ నగర్ చిల్కూర్ సురంగల్ కనకమామిడి మూర్తుజగూడ తోల్కట్ట గ్రామలా రెవెన్యూ పరిధిలో అక్రమ వెంచర్ వందల్లో వెలిశాయి గత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సమయంలో ఓట్లు దండుకునే క్రమంలో చేవెళ్ల నియోజకవర్గం లోని 84 గ్రామ ప్రజలను మభ్యపెట్టి 111 జీవో ను ఎత్తివేస్తున్నానని చెప్పడంతో మొయినాబాద్ మండల్ లో మరింత విచ్చలవిడిగా నిర్మాణాలు బహులంతస్తు భవనాలు వెలిశాయి కనీసం అక్రమ నిర్మాణాలు చేపట్టేటప్పుడు గ్రా నిబంధనలనైనా పాటించకుండా నిర్మిస్తున్నారు ఏ గ్రామ రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన కనీసం హెచ్ఎండిఏ నిబంధనలను కూడా పాటించకుండా నిర్మాణాలు జరుగుతుంటే అక్కడ సంబంధిత గ్రామ కార్యదర్శి వాలిపోయి నాకు మా సంబంధిత పై అధికారులకు మీరు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చి మీకు కావలసినంత కట్టుకోవచ్చని హెచ్ఎండిఏ నిబంధనలకు నీళ్లు వదులుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు సంబంధిత మండల ఎంపీఓను గ్రామ కార్యదర్శులను ఎవరైనా ప్రశ్నిస్తే తూతూ మంత్రంగా ఒక నోటీసు అక్రమార్కుల ముఖాన కొడుతున్నారు అక్రమ నిర్మాణాలపై పత్రికల్లో కథనాలు వస్తే అక్కడ జరిగే నిర్మాణాలు బిఆర్ఎస్ నాయకులవి కమిషనర్ స్థాయిలో ఉన్న బడా అధికారులవి అంటూ బదులిస్తూ హెచ్ఎండిఏ నిబంధనలకు అధికారులే తూట్లు పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు మొన్నటికి మొన్న సురంగల్ కనకమామిడి రెవెన్యూ పరిధిలో ఫైర్ఫాక్స్ వెంచర్ లో కే లో ఇండియా పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండా ఒక బడా నిర్మాణం నాణ్యత లేకుండా నిర్మిస్తే అది కూలి ఇద్దరూ అమాయక కూలీలు మృాఎత్యువాత పడ్డారు అయినా సంబంధిత అధికారులు గానీ ఉన్నతాధికారులు గాని స్పందించిన దాఖలాలు లేవు హెచ్ఎండిఏ పరిధిలో ఇంత జరుగుతున్న హెచ్ఎండిఏ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తున్నాయని మొయినాబాద్ మండల్ న హెచ్ఎండిఏ పరిధిలోకి తీసుకొని ఏ రోడ్లు డెవలప్ చేసిన దాఖలాలు లేవు కనీసం హెచ్ఎండియు పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఆ నిబంధనలను పాటించమని కిందిస్థాయి ఉద్యోగులకు చెప్పిన దాఖలాలు కనిపించడం లేదని అసల్యూ పరిధిలోకి మొయినాబాద్ మండల్ ఎందుకు తీసుకున్నారు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు అజీజ్ నగర్ హిమాయత్ నగర్ రెవెన్యూ పూర్తిగా గండిపేట్ జలాశయాలకు ఆనుకొని ఉంటాయి కానీ అక్కడ నాలుగు అంతస్తులు ఐదంతస్తులు భవనాలు ఇబ్బడి ముబ్బడిగా వెలుతున్నాయి వాటిపై ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని రెండో రెవెన్యూ గ్రామాల ప్రజలు వాపోతున్నారు

ప్రభుత్వం మారిన అధికారుల తీరు మారలే....... కలెక్టర్ గారు ఒకసారి ఆలోచించండి

త్రిబుల్ వన్ జీవోలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనలు ఉన్న అధికారులే వాటిని తుంగలో తొక్కుతున్నారు హిమాయత్ సాగర్ గండిపేట్ కు వెళ్లే వర్షపునీరుకు అడ్డుగా ఫ్రీ కాస్ట్ వాళ్లు నిర్మిస్తూ బహులాంతస్తుభవనాలు నిర్మిస్తున్నారు అయినా అధికారులు ఏం పట్టనట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని వీటిని







అడ్డుకునే నాథుడే లేడా అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ నిర్మాణాలతో మొయినాబాద్ మండల ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఇక్కడ రియల్ వ్యాపారులు ఇక్కడ ఉద్యోగం చేసే అధికారులే అక్రమ సంపాదన సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు అంటున్నారు రియల్ వ్యాపారులు చేసే వెంచర్లకు ప్రభుత్వ భూములు అడ్డుగా ఉంటే రెవెన్యూ సిబ్బందితో కుమ్మక్కై కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను కబ్జా చేసి రోడ్లు వేస్తూ పెద్దపెద్ద వెంచర్లకు పాల్పడుతున్నారు అయినా సంబంధిత అధికారులు నోరు మెదపకుండా నోటీసులు ఇస్తూ చేతులు దులిపేసుకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు హైదరాబాదుకు చెందిన కొందరు రియల్ వ్యాపారులైతే ధరణి రాకముందు గజాల్లో ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేశారు ఆ భూములకు ధరణి తర్వాత తిరిగి పాస్బుక్కులు రావడంతో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి గజాల్లో డబ్బులు తీసుకొని గుంటల్లో రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం మారింది ఇప్పుడైనా సంబంధిత అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి మరి

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): ఆమనగల్లు పట్టణ కేంద్రంలో సోమవారం పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ ఆలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి జయంతి ఉత్సవాలను ప్రారంభించారు.భక్తుల సమక్షంలో మార్కండేయ డోలారోహనం ఘనంగా నిర్వహించారు.పద్మశాలిల ఐక్యత కోసం మార్కండేయ సేవలు అమోఘం అని, పద్మశాలీలు అంతా ఐక్యమత్యంతో ఉండాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. అనంతరం మార్కండేయ మహర్షి జయంతి సందర్బంగా మాజీ సర్పంచ్ దివంగత గుజ్జరి పెద్దయ్య, అంజమ్మ జ్ఞాపకార్థకంగా ఆయన కుమారుడు గుజ్జరి ప్రవీణ్ స్రవంతి ఆధ్వర్యంలో శివ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘము అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య,సభ్యులు అప్పం శ్రీను, గాజుల శ్రీను, పాలది శ్రీను, చేర్కు రవి,మామిడిశెట్టి రవి,ఎంగలి యాదగిరి, అప్పి, చంద్రమౌళి,అప్పం అలివేలు, అప్పం శ్రీలత, చేర్కు విజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి పట్టివేత

**-32బస్తాలో రూ.16లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం**

**-2సెల్‌ఫోన్లు, ముగ్గురు వ్యక్తులు అరెస్టు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12) ః అక్రమంగా తరలిస్తున్న భారీ గంజాయి బస్తాలను పక్కాసమాచారంతో ఎస్‌వోటి, చేవెళ్ల పోలీసులు పట్టుకున్నారు. సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... ఒడిశా రాష్ట్రంలోని బ్రమ్మాపూర్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు చిత్ర కైలాష్ మొయిత్, నవనత్ గణపత్ చాహాన్, మదన్ బాలాసాహెబ్‌లు 32బస్తాల్లో 64కిలోల గంజాయిని తీసుకుని మహారాష్ట్రలో విక్రయించేందుకు గుర్తుతెలియని లారీలల్లో లిఫ్ట్ అడుగుతూ హైదరాబాద్ మీదుగా చేవెళ్లకు వచ్చారు. చేవెళ్లలోని శంకర్‌పల్లి చౌరస్తాలో సంగారెడ్డి వెళ్లేందుకు గంజాయి బస్తాలతో లారీల కోసం నిల్చున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్‌వోటి, చేవెళ్ల పోలీసులు తనిఖీలు చేయగా 32బస్తాల్లో రూ. 16లక్షల విలువ చేసే గంజాయి బస్తాలను గుర్తించారు. 3వ్యక్తులను అరెస్టు చేసి, 2సెల్‌ఫోన్లను సీజ్ చేశారు. అరెస్టు అయిన వారిలో ఇద్దరు పురుషులు, ఒక మహిళా ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై వీరాబ్రహ్మం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీఆర్‌ఎస్‌ను వీడుతున్న చేవెళ్ల ఎంపీపీ

**-బీఆర్ఎస్‌లో గుర్తింపు లేన్నందునే పార్టీని వీడుతున్న**

**-ఈనెల 15న బీజేపీలో చేరిక -చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 12) ః

బీఆర్‌ఎస్ పార్టీలో తగిన గుర్తింపు లేన్నందునే పార్టీని వీడుతున్నట్లు చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని దామరిగిద్ద ఎంపీటీసీగా తనను గుర్తించి చేవెళ్ల మండల ఎంపీపీగా ఎన్నుకున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి, ఎమ్మెల్యే గెలుపుకు కృషి చేసిన తమకు గుర్తింపు లేదన్నారు. గుర్తింపు లేని పార్టీలో ఉండడం తనకు ఇష్టం లేదని అందుకే బీఆర్‌ఎస్ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. ఈనెల 15న చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో చేరికల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఈటల రాజేందర్ సమక్షంలో తన అనుచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు.

# దర్మ సమాజ్ పార్టీ జిల్లా నార్త్ జోన్ కన్వీనర్‌గా అమరేందర్ మహారాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 12): ధర్మ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా నార్త్ కన్వీనర్ గా కందుకూరు మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన వై .అమరేందర్ మహారాజ్ ఎన్నికయ్యారు. కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా నార్త్ జోన్ కమిటి జిల్లా స్థాయి ధర్మ సమాజ్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బరిగెల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ... ప్రజల తరపున మాట్లాడాడనికే ధర్మ సమాజ్ పార్టీ పుట్టిందని, బడుగు బలహీన వర్గాల రాజ్యాధి కోసం ధర్మసమాజ్ పార్టీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. రంగారెడ్డి నార్త్ జోన్ జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన అమరేందర్ మహారాజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకులు విషారదన్ మహారాజ్, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కో కన్వీనర్ లు గా నియమించబడ్డ నాగార్జున, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి

హైదరాబాద్, మేజర్ న్యూస్: మార్కండేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం కు నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులుగా సీత వైద్యం కిషోర్ ను పద్మశాలి కుల బాంధవులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ద్మశాలి సంఘం వ్యవస్థాపక ( కొత్త ఇంటి సూర్యనారాయణ)(ఎన్ రామదాస్) ( భోగ మల్లేశం)( పల్నాటి వెంకటేశం) ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి నూతన కార్యవర్గం కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

# లక్ష్మిచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**★వార్షిక బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణలో ఆలయ అభివృద్ధికమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో ఈనెల 20నుండి 26వ తేది వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు ఆలయ అభివృద్ధికమిటీ చైర్మన్ పాలాది ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు, వేణుగోపాల్‌ల సమక్షంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ఆయన వాల్‌పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న అంకురార్పణ, ధ్వజారోహణం, 21న స్వామివారి ఎదుర్కోళ్ళు, 22న స్వామివారి కళ్యాణోత్సవం, 23న స్వామివారి చిన్న రథోత్సవం (చిన్న తేరు) 24న బ్రహ్మరథోత్సవం (పెద్ద తేరు) 25న ధోపోత్సవం 26న చక్రతీర్థం, గరుడసేవ, నాగవల్లి కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని పాలాది ఆంజనేయులు వివరించారు. ఆయా తేదిలలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవ వేడుకలకు భక్తులంతా తరలివచ్చివిజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల్ ఎంపిపి దేపావత్ కమ్లిమోత్యానాయక్, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మరెడ్డి, నాయకులు బ్రహ్మచారి, పాలాది కిషన్, భాస్కర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, వెంకట్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సాయిరెడ్డి, హన్మానాయక్, శేఖర్ రెడ్డి, బిక్కు నాయక్, రవీందర్ రెడ్డి, సోమయ్య, క్యామ రాజేష్, అశోక్ రెడ్డి, తరుణ్, జగదీష్ గౌడ్, పాండు, సేవ్యా, సక్రు తదితరులు పాల్గొన్నారు.

## పదవీకాలం పూర్తిచేసుకున్న సర్పంచ్‌లను సత్కరించిన మాజీ ఎమ్మెల్యేలు




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామపంచాయతిలలో ఇటీవలే 5యేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న బిఆర్‌ఎస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులను సోమవారం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజులు సత్కరించినట్లు కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 5యేండ్ల కాలంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, పాలకవర్గసభ్యులు చేసిన కృషిని వారు ప్రశంసించి అభినందించినట్లు లక్ష్మీనర్సింహ్మరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామపంచాయతిలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు ఉన్నట్లు ఆయన వివరించారు.

# పట్టుదలతో ప్రయత్నిస్తే విజయం మీ వెంటే : ప్రిన్సిపాల్ రమాదేవి

**–2024 లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించిన చేవేళ్ళ పాఠశాల విద్యార్థిని ప్రసన్న వాణి**





మొయినాబాద్ మేజర్ న్యూస్:విద్యార్థులు విద్యతో పాటు అని రంగాల్లో రాణించాలని సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థి దశనే మూలమని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యం చేరేవరకు ప్రయత్నించాలని అప్పుడే ప్రతి విజయం మీ సొంతం అవుతుందని చేవెళ్ల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. ఆదివారం వికారాబాద్ లో నిర్వహించిన నేషనల్ ఓపెన్ కరాటే కుంఫూ ఛాంపియన్ షిప్ - 2024 మాస్టర్ జపాన్ షోటోఖాన్ కరాటే డు అసోసియేషన్ ఇండియా వారి ఆధ్వర్యంలో కుంఫూ కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల లో 7.వ. తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రసన్న వాణి పాల్గొని పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీలకు వచ్చిన చైర్మన్ షైహన్ , వైస్ ప్రెసిడెంట్ షిహాన్ యు.యం. ప్రియ దర్శిని , టోర్నమెంట్ జనరల్ సెక్రటరీ క్యోషి డా.డి.విజయ్ మరియు డైరెక్టర్ ఖ్యోషి మహమ్మద్ ఖాజా పాషా గారి చేతుల మీదుగా ప్రథమ స్థానంలో నిలిచిన ప్రసన్న వాణి కి మెరిట్ సర్టిఫికేట్ మరియు బంగారు పతకం ను అందజేయడం జరిగింది. పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అధికారి డా. శారద వెంకటేష్ గారు చేవేళ్ళ పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి గారు, ఉపాధ్యాయ, అధ్యాపక బృఎందం ప్రసన్న వాణి ని అభినందించారు. ప్రిన్సిపాల్ రమాదేవి గారు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ లక్ష్యాన్ని చేరేవరకు పట్టుదలతో కృఎషి చేయాలని తెలిపారు. కుంఫు కరాటే పోటీల్లో మా పాఠశాలకు ప్రథమ బహుమతి రావడం గర్వంగా ఉందని ఆమె అన్నారు.

## ఠాగూర్ బాలాజీసింగ్‌కు గ్రంథాలయసంస్థ మాజీ డైరెక్టర్ శుభాకాంక్షలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): టిపిసిసి అధికారప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు వస్పుల జంగయ్య స్థానిక నాయకులతో కలిసి హాజరై బాలాజీసింగ్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జన్మదిన కేక్‌ను కట్‌చేయించి పార్టీ శ్రేణులు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12) : నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ రరేందర్‌రెడ్డి చాలా కాలం సెలవు పెట్టడంపై స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఒక్క సారిగా నార్సింగి మున్సిపల్ కమిషనర్ మారిపోవడంపై పలు అనుమానాలు తలెత్తతున్నాయని స్థానికులు అనుకుంటున్నారు. దీనికి తోడు ఈ మధ్య కాలంలో హెచ్‌ఎండీఏ డైరెక్టర్‌పై జరుగుతున్న విచారణలో నార్సింగి మున్సిపాలిటీలో నిర్మాణం జరుగుతున్న ఓ బహుళ అంతస్తు నిర్మాణంలో భారీగా ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు రావడం, ఆరోపణలు వచ్చిన ఒక్క రోజులోనే వెంటనే కమిషనర్ దీర్ఘకాలిక సెలవు పెట్టడంపై పలు అనుమానాలు ఉన్నాయని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

# తెలంగాణ ఉధ్యమనేత ఠాగూర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**★మాడ్గులతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి బాలాజీసింగ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు, తెలంగాణ ఉధ్యమకారులు : మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 12): తెలంగాణ మలిదశ ఉధ్యమనేత, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ , టిపిసిసి ప్రత్యేక అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగిందని మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, తెలంగాణ ఉధ్యమనాయకులు మసున విష్ణునేత తెలిపారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాల నుండే కాకుండ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉధ్యమకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాలాజీసింగ్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వారు వివరించారు. ఠాగూర్‌ను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినవారిలో మాడ్గుల మాజీ సర్పంచ్ సూధిని సునితాకొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, తెలంగాణ ఉధ్యమకారులు మట్టపల్లి రమేష్‌గౌడ్, సురేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కోనాపురం రాజు అదే విధంగా అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్‌తో కలిసి కాంగ్రెస్ నేత సూధిని శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఎర్కలి శివగౌడ్, వివిధ మండలాల పార్టీ శ్రేణులు, ఉధ్యమకారులు బాలాజీసింగ్‌ను సత్కరించినవారిలో ఉన్నట్లు అన్నెపాక రాములు, మసున విష్ణులు వివరించారు.